సంపుటి : 6
సంచిక : 4
జూలై : 2006

రచన
ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **సీయస్సార్ రేఖాపద చిత్రం**    చిత్రకారుడు : **బాపు**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net*    *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం :: జడబిళ్ళ - సిద్ధాబత్తుల సుభాషిణి ... 19
ఒక దీపం వెలిగించు - ఎమ్మెస్వీ గంగరాజు ... 26
పాఠం - మూలా రవికుమార్ ... 38
వీడా నా కొడుకటంచు... - 'బాబి' ... 52
కథాప్రహేళిక :: అలవాటు - టి.యస్. కళాధర్ ... 93

## సీరియల్ రచనలు

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 12
కలలు కాజేయకు... - శ్రీఉదయిని... 43
వీర విక్రమార్కుము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 66
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

## ప్రత్యేక రచన

పూర్వస్మృతులు - సి.యస్.ఆర్. ఆంజనేయులు ... 72

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
సాహితీవైద్యం - వసుంధర ... 30
ముళ్ళకుర్చీలు - ఎలక్ట్రాన్ ... 59
అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 65
కథాప్రహేళిక (141-145) ఫలితాలు ... 88

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో కథకులు : శారద; నిశాపతి; కె.వి. రమణరావు; ఎస్.ఎం. నండూరి; వాలి హిరణ్మయీదేవి; ఎం. సుగుణరావు, తాడికొండ శివకుమారశర్మ; సలీం; తదితరులు

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-500 044
ఫోన్: 27612041
***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

# మాయాబజార్ స్వామిచిత్రానంద



**శ్రీ** కె. వ్యాఘ్రేశ్వరరావుగారంటే అతి కొద్దిమందే గుర్తుపడతారు. కె.వి.రావు గారంటే తెలుగు సినిమా జగత్తంతా గుర్తు పడుతుంది. 'స్వామి చిత్రానంద' అంటే సాహితీ ప్రియులందరికీ ఎరుక!

అర్థశతాబ్దంపైగా తెలుగు చలన చిత్ర సీమలో దర్శకత్వ శాఖలో లబ్ధప్రతిష్ఠులైన దర్శకులకు సహకార దర్శకునిగా చేదోడు వాదోడుగా పనిచేశారు – కె.వి. రెడ్డి, ఆదుర్తి సుబ్బారావు, బాపు గారలతో కె.వి. రావుగారి అనుబంధం అపురూపమైనది. ఇన్నేళ్ళ అనుభవం ఉన్న మీరు స్వయంగా దర్శకత్వ బాధ్యతలు ఎందుకు చేపట్టలేదని ఒకసారి అడిగితే 'అప్పుడు ఒక్క దర్శకుడిగానే ఉండిపోతాను. ఇప్పుడు అందరికీ అన్ని రకాలుగా సహకారం అందించగలుగుతున్నాను. అదే నాకు ఇష్టం' అని సమాధానమిచ్చిన భేషజం లేని వ్యక్తి.

మనిషి ఎంత నిగర్వో అంత సౌమ్యుడు. అలాగే – ఆయన చేతి వ్రాత బహు చక్కగా ఉంటుంది. రచయితగా ఆయనకు రావలసినంత గుర్తింపు రాలేదేమోననిపిస్తుంది. అందుకు ఆయన విరివిగా రచనలు చేయకపోవడం కూడా ఒక కారణం కావచ్చు. 'రచన' ప్రారంభానికి ముందు నుంచీ ఆయన ఆత్మీయుడు. ప్రారంభ సంచిక నుంచీ పుష్కరకాలంపైగా 'మాయాబజార్' శీర్షిక నిర్వహించారు. తెలుగు చలనచిత్ర సీమలోని తెర వెనుక కబుర్లు ఎన్నో ఈ శీర్షిక ద్వారా పాఠకులకు అందించి అలరించారు. 'రచన' ప్రారంభ సంచికలో 'మాయాబజార్' సినిమా స్క్రిప్ట్ మీది సమగ్ర వ్యాసానికి ఆ సినిమాలోని మంచి స్టిల్స్ ప్రత్యేకంగా సంపాదించి పంపించారు.

'నేడే హీరోయిన్ బర్త్‌డే'; 'పెళ్ళికెళ్ళిచూడు' లాంటి వ్యంగ్య కథలు, భారత స్వాతంత్ర్యోదమ నేపథ్యంలో 'త్యాగఫలం' అనే నవల మొదలైన వారి రచనలు 'రచన'లో ప్రచురితమయ్యాయి.

హైదరాబాద్ వచ్చినప్పుడల్లా తప్పక కలిసి ఎన్నో కబుర్లు చెప్పేవారు. 'రచన'కు చాలామందిని చందాదారులుగా నమోదు చేయించారు. 'రచన'కు ఆత్మీయమిత్రులైన శ్రీ కె.వి.రావుగారు తన 79వ ఏట, 12.6.2006న పరమ పదించారు. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ 'స్వామి చిత్రానంద' గారి దివ్యస్మృతికి ఈ సంచికను అంకితం చేస్తున్నాం.

**164**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

శతజయంతి సందర్భంగా...

# పూర్వస్మృతులు

## సి.యస్.ఆర్. ఆంజనేయులు

**ఫి**ల్ము స్టూడియో సెట్ మీద తన తొలిరోజు అనుభవాన్ని వర్ణిస్తూ మహానటులు స్వర్గీయ శ్రీ సి.ఎస్.ఆర్. ఆంజనేయులు యిలా చెప్పారు.

'1931 నుంచి సినిమా గాలి అప్పుడప్పుడు నాకు తగులుతూ వచ్చింది. కాని ఆ గాలికి నేను తట్టుకున్నా. నాటకరంగం నన్ను పూర్తిగా ఆకర్షించడం చేత సినిమా మీదికి నా దృష్టి అంతగా పోలేదు. అదీకాక సినిమారంగంలోకి అంతకు పూర్వం దూకిన యడవల్లి, మాధవపెద్ది లాంటి వాళ్ళు సరిగ్గా రాణించలేకపోవడం కూడా సినిమా పట్ల నాకు కొంతవరకు విముఖత కలిగించింది.

అది 1935వ సంవత్సరం. "తుకారాం", "పతితపావన" నాటకాల ద్వారా ఆంధ్రదేశంలో కాస్తో, కూస్తో పేరు సంపాదించాను. అంతకు ముందే పౌరాణిక నాటకాలలో కృష్ణుడు, నారదుడు మొదలైన వేషాలు కూడా వేశాను. అందుచేత నా పేరు కూడా సినిమా నిర్మాతల జాబితాలోకి ఎక్కడంలో వింత ఏమీ లేదు.

నేను పని మీద తెనాలి వెళ్ళి మిత్రుడు టి.వి. శాస్త్రి యింట్లో దిగాను. స్వర్గీయ శ్రీ కురుకూరి సుబ్బారావు నన్ను అక్కడ పట్టుకున్నాడు. "మేము సరస్వతీ టాకీస్ అనే కంపెనీ పెట్టాం. 'ద్రౌపదీ వస్త్రాపహరణం' తీయబోతున్నాం. మీరు తప్పకుండా దాంట్లో కృష్ణుడు వేషం వెయ్యాలి" అన్నారు శ్రీ సుబ్బారావు. ఇంతవరకు సినిమాకు తొలగి తొలగి వెళుతున్నా, ఇప్పుడు దాంట్లోకి పోయి, దాని అంతేమిటో తెలుసుకోవాలనిపించింది.

తెలుగుదేశంలో ఒక బృందాన్ని పెట్టుకొని ఎన్ని నాటకాలాడినా పేరు ప్రసన్నమే కాని పైసా కటాక్షం లేకపోయింది. నేను ఆడిన నాటకాల్లో సగం ప్రజాహిత సంస్థలకు అంకితమయ్యాయి. తక్కిన సగం నేను పెట్టిన ఖర్చు నాకు ముట్టజెప్పాయి. అందుచేత సినిమాల్లోకి వెళితేనన్నా నాలుగు డబ్బులు ముడతాయేమోననే ఆశతో 'నాకు అయిదు వేల రూపాయలిస్తే వస్తా' అన్నాను శ్రీ సుబ్బారావుతో. ఆ అయిదు వేలు పెట్టి పది ఎకరాల మాగాణి కొనుక్కోవాలని భుక్తికి కష్టపడకుండా ముక్తికి పాకులాడదామని నా అభిమతం. 'సరే అలాగే యిస్తాను' అన్నారు శ్రీ కురుకూరి.

'డబ్బు తీసుకొని నేను అంత చిన్న పాత్ర వెయ్యడం బాగుంటుందా' అని శ్రీ సుబ్బారావును అడిగాను. ఆ పాత్రను రబ్బరులాగా ఎంతయినా సాగదీసుకోవచ్చని ఆ పాత్రకు సంబంధించిన ఘట్టాలని నేను ఎన్ని రాసుకొచ్చినా, వాటినన్నిటినీ తప్పకుండా చిత్రంలో పెట్టిస్తానని శ్రీ కురుకూరి నాకు హామీ యిచ్చారు.

ఇక్కడ నేను ఒక్క విషయం చెప్పాలి. సరస్వతీ టాకీస్ వాళ్ళు, 'ద్రౌపదీ వస్త్రాపహరణం' తీయబోతోంటే కావలి గుప్త 'ద్రౌపదీ మానసంరక్షణం' మొదలెడుతున్నాడు. మొత్తానికి తెలుగుదేశంలో ఉన్న నటీనటులంతా భారత రణ కోక్షోణిని స్ఫురణకు తెస్తూ, రెండు గుడారాలలో ఏదో ఒక దాంట్లో చేరిపోయారు.

**నాకు పోటీ బందా :** ఎడవల్లికి పోటీ బళ్ళారి రాఘవాచారి. మొత్తానికి యీ పోటీ ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని, రసపిపాసను నటీనటుల్లోకి రేకెత్తించాయి.

శ్రీ కురుకూరికి మాట యిచ్చి నేను పొన్నూరు వెళ్ళాను. సినిమా బుఖ్ఖను తొలవడం మొదలు పెట్టింది. నాటకంలోలాగ మనం నటిస్తూ పోతోంటే కెమెరా తిరుగుతుంది కాబోలు ననుకున్నా నేను. మునిపల్లె సుబ్బయ్య నాకు మిత్రుడు. ఆయన యీ వరకే 'ప్రహ్లాద' చిత్రంలో హిరణ్యకశిపుడు పాత్రదాల్చి తిరిగొచ్చాడు. నేను 'ద్రౌపదీ వస్త్రాపహరణం'లో నటించబోతున్నట్లు



సీనియర్స్ సియస్సార్

(11.7.1907 :: 8.10.1963)




ఆయనకు తెలిసింది. ఇక ఇక్కడ నుంచి ఆయన నాకు సినిమా 'టెక్నిక్' నూరి పోయడం మొదలు పెట్టాడు. కెమెరాలో ఫిల్ము నిముషానికి నలభై అడుగులు తిరుగుతుందని, ఒక వైపు నుంచి మరో వైపుకు మెడ తిప్పేటప్పుడు మెల్లిగా తిప్పాలని, లైట్ల ముందర నిల్చోవడం సామాన్యునికి అలవి కాదని ఏమేమిటో కోశాడు. పాపం ఆయన చెప్పినవన్నీ విన్నా.

'ద్రౌపదీ వస్త్రాపహరణం' పర్యవేక్షణ దర్శకుడు శ్రీ హెచ్.ఎం. రెడ్డిగారితో నాకు పూర్వ పరిచయం లేకపోలేదు. ఆయన నన్ను అంతకు పూర్వం సినిమాలలోకి ఆహ్వానించడం, కారణాంతరాల వల్ల నేను నిరాకరించడం జరిగాయి. 'ద్రౌపదీ వస్త్రాపహరణం' చిత్రాన్ని రెడ్డిగారు పదిహేను రోజుల్లో తీస్తానని సరస్వతీ టాకీస్ వాళ్ళతో చెప్పినట్లు జ్ఞాపకం. వాళ్ళు మొత్తానికి కొంటె కోమట్లు కావడం చేత చిత్ర నిర్మాణం కనీసం నెల అయినా పడుతుందని చేతిలో ఒక లక్ష రూపాయలయినా లేకపోతే అవాంతరాలకు తట్టుకోవడం కష్టమని వాళ్ళు తెలుసుకున్నారు. 'నీకు సంబంధించిన పని నాలుగైదు రోజులకంటే ఎక్కువ పట్టదు' అని వాళ్ళు నాతో చెప్పారు. కానీ, వాళ్ళు సినిమా వ్యాపారానికి చాలా కొత్తవాళ్ళని వాళ్ళ లెక్కలన్నీ తారుమారవుతాయని నేను అప్పుడే గ్రహించాను.

'ద్రౌపదీ వస్త్రాపహరణం' చిత్రంలో పనిచేసిన నటీనటుల్లో నాకే హెచ్చు మొత్తం యిచ్చారు. ఎడవల్లికి, దొమ్మేటికి నాకిచ్చిన మొత్తంలో సగమిచ్చారు. నాకు ముట్టచెప్పిన మొత్తాన్ని దృష్టిలో పెట్టుకొని సరస్వతీ టాకీస్ వాళ్ళు నన్ను నాలుగు రోజుల్లో వదిలిపెట్టేస్తారని నేను ఎప్పుడూ అనుకోలేదు. పొన్నూరులో కవి, పండితుడు అయిన చింతలపూడి శేషగిరిరావుగారి చేత భాగవతంలో కృష్ణుడి పాత్రకు సంబంధించిన కొన్ని రసవత్తర ఘట్టాలను రాయించుకొని వెళ్ళాను. దాంట్లో రాజసూయ యాగానికి సంబంధించిన సన్నివేశం కూడా ఉంది. మా ముఠా అంతా కొల్హాపూరుకు మంచిరోజు చూసుకొని తర్లిపోయాం. గోంగూర పచ్చడి, ఆవకాయ జాడీలు మాతో పాటే ప్రయాణం సాగించాయి.

కొల్హాపూర్‌లో చలి జాస్తి. అక్కడి చలి నరాలు తినేస్తుంది. ఆ చలి బాధను ఓర్చుకుంటూ మేమంతా లాడ్జిలో మకాం పెట్టాం.

స్వర్గీయ శ్రీ గూడవల్లి రామబ్రహ్మం అక్కడ తన పెత్తనం చెలాయించారు. 'నటీనటులంతా పొద్దున్నే ఏడు గంటలకే హాజరు కావాలి. అలా హాజరు కాకపోతే వాళ్ళ జీతాలు దామాషా పద్ధతి మీద కోతకు గురవుతాయి' అని ఒక బోర్డు మీద వ్రాసుంది. అది చూడడంతోటే నాకు నిజంగా ఒళ్ళు భగ్గున మండింది. 'ఏమిటయ్యా యీ రాత' అని అడుగుదామనుకున్నా కానీ డిసిప్లిన్‌కు సంబంధించిన వ్యవహారమనుకొని నాలో నేనే సమాధానపడ్డాను. మిత్రులు తంగిరాల హనుమంతరావు అక్కడ 'అబ్సెంట్లు' 'ప్రజంట్లు' వేస్తుండేవాడు. నేను చాలా రోజులు పొద్దున ఎనిమిది గంటలకు ఆఫీసుకు వెళ్ళడం చేత నాకు 'అబ్సెంట్లు' చాలా ఎక్కువ పడ్డాయి.

షూటింగుకు హాజరు కావడానికి నా వంతొచ్చింది. తెల్లవారుఝామున నన్ను మేకప్‌కు తీసుకుపోయారు. ఒక అర్ధగంటలో మేకప్ చేసుకుని నేను సెట్ మీద కాలెట్టాను. నేను ఎలా నటిస్తున్నానో చూడాలని మావాళ్ళు, అక్కడి వాళ్ళు చాలామంది సెట్ మీది కొచ్చారు.

సెట్ మీద ప్రతిమనిషి సూట్, బూట్‌తో ఉన్నారు. 'ఆఫ్', 'ఆన్', 'షూట్', 'కట్' అంటూ ప్రతివాడు పొలికేకలు పెడుతున్నారు. నిజంగా ఆ పొలికేకలతో స్టూడియో కప్పు తూట్లు పడుతోంది. వీళ్ళు యిలా కేకలేస్తూ పైనబడి కొడతారేమోనని కూడా నాకు అనిపించింది.

పర్యవేక్షణ దర్శకులు శ్రీ హెచ్.ఎం.రెడ్డి, దర్శకులు శ్రీ హెచ్.వి. బాబు నన్ను రంగంలో నిల్చోబెట్టారు. పొన్నూరులో మిత్రుడు మునిపల్లె సుబ్బయ్య నూరిపోసిన 'టెక్నిక్' నాకు చటుక్కున జ్ఞాపకం వచ్చింది. నా హావభావాలన్నీ మెల్లిగా చూపెట్టడం మొదలెట్టాను. 'అలా కాదయ్యా బాబూ ఫాస్ట్‌గా ఉండాలి' అన్నాడు శ్రీ రెడ్డి. దాంతో మునిపల్లె సుబ్బయ్య టెక్నిక్ ఏమీ పని చేయలేదని గ్రహించా. సెట్ మీద సుబ్బయ్య అగవడ్డప్పుడు నిముషానికి కెమెరా నలభై అడుగులు తిరిగిందని యిప్పుడది నిముషానికి తొంభయి అడుగులు తిరుగుతున్నదని - టెక్నిక్ అప్పటికి, ఇప్పటికి మారిందని కనిపెట్టా.

దర్శకుడు శ్రీ రెడ్డి సన్నివేశపు భావం చెప్పకుండా హస్తముద్రలు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



**'జగదేకవీరుని కథ'లో....**




**మే** నెల సంచిక చాలా ఆలస్యంగా చేరింది. 20వ తేదీన చేరింది. పోస్టల్ శాఖ జాప్యం భరింపజాలనిది. అంతకుముందు ఏప్రిల్ సంచిక అలానే ఆలస్యంగా చేరింది. అందువలన పజిల్ పంపడం ఆలస్యమవు తున్నది. పొడిగింపు చందా మార్చి నెలలోనే పంపించాను. కానీ సంచిక కవరుపైన ఇంకా 160 అనే నంబరు వస్తున్నది.

– తాతిరాజు జగన్ (బరంపురం)

*(ఏప్రిల్ నెల నుంచీ పోస్టల్ వారి ఆలస్యపు బట్వాడాకి కారణాలు ఊహించలేక పోతున్నాం. ఇక్కడ విచారించగా పోస్ట్ చేయ బడిన రోజునే (1 లేదా 2 తారీకుల్లో) వాటిని ఆయా ఊళ్ళకు వెళ్ళే ఆర్.ఎమ్.ఎస్.లో వేస్తున్నట్లుగా విదితమైంది. చందా పొడిగింపు నెంబర్లు మార్చడంలో జాప్యం జరుగుతోంది. త్వరలో మార్చగలమని మనవి. – సం॥)*

శ్రీ శాయిగారికి సంపాదకీయమే 'రచన'కు ఆయువుపట్టు. సంపాదకీయము చదవందే పత్రిక పేజీలు తిరగవేయబుద్ధవట్లేదు. ముఖ్యంగా నాకు తెలియని విషయాలు సంపాదకీయంలో గ్రహించగలుగుతున్నాను.

– *ఎ. హరికుమార్ (నాగపూర్)*

'రచన' సంపాదకీయానికి అర్హమైన "అక్షర – డి.ఆర్. అభినందన" గ్రంథం అమూల్యము. సంపాదకీయంలో అన్నట్లు తెలుగువారికది ఒక అపురూప కానుక. దాని రూపకల్పనలోను, విస్తృతిలోను, వైవిధ్యంలోను ఎంతో శ్రద్ధ కనబడుతుంది. "దీనికి ముందు ఇట్టి గ్రంథము లేదు. దీని తరువాత ఇట్టి గ్రంథము రాదు" అని చెప్పుకోతగినది. అయితే, ఇంతకు కొన్ని నెలల క్రితమే ఇదే కోవకు చెందిన గ్రంథమొకటి ప్రచురణకు నోచుకున్నది. అది శ్రీ యగళ్ళ రామకృష్ణగారి (శ్రీకాకుళం) షష్టిపూర్తి సంచిక, 'కొమ్మలు – రెమ్మలు'. అది ఈ గ్రంథమంత విశాలమైనది, వైవిధ్యము కలది కాకపోయినా, ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. అది ఈ గ్రంథానికి "ముందునడక" (Fore runner) వంటిది.

ఈ రెండూ చూచాక కొంచం అటు ఇటుగా మేధావులు ఒక్కవిధంగానే ఆలోచిస్తారని నాకు నమ్మకం కలుగుతున్నది.

– కణుగుల వేంకటరావు (శ్రీకాకుళం)

*(మీరన్నది నిజమే! 'కొమ్మలు – రెమ్మలు' గౌతమి అయితే, 'అక్షర' గోదావరి వంటిది. ఆ పుస్తకాన్ని గురించి కూడా వీలువెంబడి పరిచయం ప్రచురించడం జరుగుతుంది. – సం॥)*

ఈ జనవరి 'రచన'లో కవి వేమన గురించి, చాలా తెలియని విషయాలు వేణుగోపాలరావుగారు తెలియబర్చారు. అలానే, ఆర్వీయార్‌గారు "ఆంధ్ర సాహిత్య చరిత్ర" అనే విషయంపై చాలా కృషి చేసి ప్రత్యేక రచన చేశారు. ఇటువంటి రచనల వలన పాఠకులకు తెలియని విషయాలు తెలియడమే గాక, తెలుగు భాషపట్ల అభిరుచి కూడా పెరుగుతుంది. రచయితలకు అభినందనలు. మామూలు కథలేగాక, సాహిత్యపరమైన చక్కని ప్రత్యేక రచనలు కూడా మాకు అందజేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు. ఇదేవిధంగా, ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ దొరగారి జీవిత విశేషాలు, ఆయన తెలుగు భాషకి చేసిన అమూల్య సేవలు, విపులంగా, పాఠకలోకానికి త్వరలో అందజేయాలని కోరుతున్నాను.

– కావూరు రామారావు (హైదరాబాద్)

ఇంట్లో పిండివంటలు, కొత్త బట్టలు, ఆ ఒక్కరోజుకి పరిమితం అయితే, ప్రత్యేక సంచికలు ఆ నెలంతటికీ (ఇంకా చెప్పాలంటే మరో పండుగ వచ్చేంతవరకు) ఒక రకమైన నిండుతనం తీసుకురావటం అనేది చాలా మంచి కాన్సెప్ట్. పైగా వివిధ అంశాలకు (కథలు, కవితలు...) ఆకర్షణీయమైన బహుమతులు! నా ఊహ తెలిసి గత 25–30 సంవత్సరాలుగా "దీపావళి యువ" మొదలు చాలా వార/మాస ప్రత్యేక సంచికలు చూసాను / చదివాను.

అయితే, ఏప్రిల్ 2006, ఉగాది ప్రత్యేక సంచిక ఈ ఉత్తరానికి ప్రేరణ అయింది. పండుగలని పరిహసించే వ్యంగ్య కార్టూనులు ఎంతవరకూ సమంజసం? సంక్రాంతికి గొబ్బెమ్మలతో కొట్టటం / కాలు జారిపడడం, ముగ్గులు వేస్తూ ఎక్కడికో పోవటం, భర్తలు కాపలా కాయటం, నడుం నెప్పికి డాక్టర్ల సలహాలు, అల్లుళ్ళ కోరికలు – మామల సన్యాసం; ఉగాదికి ఏకంగా మహత్తరమైన ఉగాది పచ్చడిపైనే దాడి! కవితలు హేళన అయ్యే విధం చూస్తుంటే అసలు కవిత్వం అంటే కొత్తవాళ్ళకి భయం పట్టుకునే విధంగా ఉంటుంది. మా అమ్మాయి కవిత్వం వ్రాయటం తప్పా అని అడిగితే ఏం సమాధానం? దీపావళి కార్టూనులు ఈ పాటికి పాఠకుల దృష్టిలో మెదిలే ఉంటాయి. ఈ మూసలోంచి బయట పడలేమా? 'రచన'కి ఇంతకంటే ప్రత్యేకమైన కార్టూన్లు కరువా? ఆలోచించండి.

– డా.ఎ. రామకళ్యాణ్ *(తిరుచ్చి)*

ఏప్రిల్ సంచికతో శ్రీ ఉదయినిగారి నవల "కలలు కాజేయకు" విజ్ఞానదాయకంగా, ఇన్ఫర్మేటివ్‌గా ఉంది. వారికి, మీకు అభినందనలు.

ఎలక్ట్రాన్‌గారి కథ "ఇంటికి దీపం" కథను మూడు భాగాలుగా చెయ్యవచ్చు మొదటి భాగం పదవీ విరమణ చేసి, ప్రశాంతంగా పల్లెలో జీవన విధానం. అందులోనే సాధక బాధకాలు వివరించారు. రెండవ భాగంలో ఒక యువతి పనిమనిషిగా చేరి ఈ విషయం గోప్యంగా ఉంచడాన్ని. తను పనిచేసిన వారికి తెలియకుండా ఉండాలని వారిని పెళ్ళికి పిలవనని ఖచ్చితంగా చెబుతుంది. కాని కట్నాని కోసం ఆటోను అమ్మిన డబ్బుతో తాగేసి పెళ్ళికి కట్నం తేలేక పెళ్ళివారు వెనక్కి వెడతారు. ఈ పరిస్థితులతో కొన్నాళ్ళ తరువాత మళ్ళీ ప్రత్యక్షమవుతుంది పని కోసం మాణిక్యం ఉదర పోషణ, చెల్లెళ్ళ విద్య కోసం.

తరువాత వారింట్లో ముత్యాలు చేరు. భర్త

చేత అన్ని విధాల బాధలనుభవించి, మోస గింపబడి తాగిన మైకంలో తనకు రంకు కడితే అట్ల కాల్చివాడి బుగ్గ మీద వాత పెడు తుంది. తన పనిచేసే ఇంటి దగ్గర బిచ్చగాడి అవతారం ఎత్తిన అతన్ని తిట్టి పంపిస్తుంది. మూడవ వ్యక్తి ఆ యింటి దీపం అనుభవంతో ప్రాక్టికల్ సమస్యలకు పరిష్కారం చూచించి మాణిక్యానికి, ముత్యాలుల సమస్య తీర్చు తుంది. కథ బహుమతికి తగినదే కాని మొదట్లో పదవీ విరమణ చేసి ఆ ఊళ్ళో సాధక బాధకాలు అంత విపులంగా వివరించడం అనవసరమని నా అభిప్రా యం. ఈ నా విశ్లేషణ అందజేస్తే సంతోషి స్తాను. వీలుంటే వారి చిరునామా పత్రికా ముఖంగా కాని నాకు విడిగా ఒక పోస్టు కార్డు పంపితే సంతోషిస్తాను. ఆయనను స్వయంగా అభినందిస్తాను. గత పన్నెండేళ్ళ నుంచి 'రచన' అభిమానిని. కథానిలయం చేరవలసిన కథకుల వివరాలు రచన సేక రించి పంపి బాగుంటుందని అభిప్రాయం.

– పెద్దాడ వెంకటేశ్వర్లు *(సికానగర్)*

పాల్‌గాగిన్ విషాద స్వప్నం అమరశిల్పి శతాబ్దం క్రితం గాథ – ముఖచిత్రం బాగుంది. కార్టూన్లు బాగున్నాయి. భోజరాజు కథలు కుతూహలంగా ఉన్నాయి. నిరాహార దీక్ష కార్టూను బాగుంది. ఏమి లేకున్నా అన్నీ ఉన్నట్లనిపిస్తే అది ఆధ్యాత్మికత. అన్నీ ఉన్నట్లున్నా ఏమి లేనట్లనిపిస్తే ఆధునికత అన్న మాట బాగుంది. శ్రీ సిద్ధా కృష్ణమూర్తి గారి సేవా విశిష్టత కొనియాడదగినది. 'రచన' విలక్షణంగా సాగుతుంది బాగుంది.

సెలయేటి కన్య ముఖచిత్రంతో వెలిసిన రచన ఇంటింటి పత్రిక మనోజ్ఞంగా ఉంది. పజిల్స్ విజేతలకు అనుకున్న బహుమతులు పంపుట లేదు. లిఖితసాహిత్యం అంతరిస్తుం దనే భావన కవనశర్మ గారు అను కొనుటలో సందేహం లేదు. కార్టూన్ల పరంపర బాగుంటు న్నాయి. ఏదొక పేరు చెప్పి నగదు బహుమతులను యిచ్చి "ఆర్థిక లోయలోనికి" పడకూడదు. పూలమ్మాయి కథ బాగుంది. భ్రమలోనైనా బ్రతకడం అవసరమన్న సంవేదన బాగానే ఉంది. రచన "గడినుడి" ఇంకా, విస్తృతంగా ఉండాలి (పజిలింగ్). రఘునాథ్ స్మృతి సమంజసంగా ఉంది. పత్రిక నిర్వహణకు ఇంకెన్నో ఆకర్షణలు ఉంచాలి.

– వాస్తు రామచంద్ర (నెల్లూరు)

తిరుపతికి 'రచన' చాలా ఆలస్యంగా వస్తున్నది. అది ఒక్క రైల్వేస్టేషన్‌లో, మరో రెండు దుకాణాల్లో మాత్రమే దొరుకుతున్నది. ఈ నెల ఇంతవరకూ రాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోగలరు.

ఇంటికి దీపం, ఆసరా, నిమజ్జనం కథలు చాలా బావున్నాయి. వంగూరి చిట్టెన్‌రాజు గారి 'చూపులు కలసిన శుభవేళ' ఒక విశిష్ట వాస్తవిక రచన. చాలా సహజంగా ఉంది. మరిన్ని అట్టి ఎన్‌కౌంటర్స్ గూర్చి ప్రచురింపగలరు.

–రా. రమేష్ *(తిరుపతి)*

మే నెల 'రచన'లోని రచనలు అన్నీ అలరించాయి – ఒక్క అనువాద కథ 'షెర్లాక్' తప్పింది. అనువాదం అనువుగా లేక చదవడానికి ఇబ్బంది పడ్డాను.

బొమ్మలు చెప్పిన కథలతో బుచ్చిరాజు రంజింపచేస్తున్నారు. 'నీకేం హాయిగా కుర్చీలో కూర్చుని ఎన్నైనా చెప్తావు' అనేవారికి ఎలక్ట్రాన్ 'ముళ్ళకుర్చీలు' సమాధానం చెప్తాయి.

జగమెరిగిన .... అన్నట్లుగా 'వసుంధర' ఆరాధనాలయంలో సాహితీవైద్యం గురించి వేరే చెప్పాలా? కలలు కాజేయకని శ్రీఉదయిని చక్కగా చెప్తున్నారు.

– పరుచూరి రవిబాబు *(రేపల్లె)*

'రచన'లోని రచనలు ఎంతో విశ్లేషణాత్మ కంగా ఆలోచింపచేస్తున్నాయి.

కథలు, వాటి విశేషాలు వర్ణించడానికి అతీతంగా వున్నాయి. ఇటువంటి అమూల్య మైన విషయాలు సేకరించి అందరికీ ఎంతో ఆనందాన్ని విజ్ఞానాన్ని పదిలపరచుకొనే అవకాశం గలగడం అదృష్టం.

– *భరణి (వైజాగ్)*

'నిజమేనేమో'లో ఎంత తర్కబద్ధంగా చెప్పినా అవన్నీ నమ్మకంపై ఆధారపడ్డవే. ఇలాంటి వాటికి ఇతర మతాల వారు అవకాశమే ఇవ్వలేదు. వారి గ్రంథాలలో ఉన్నది నమ్మాల్సిందే. నమ్మనివారు ఆ మతాలలో ఉండడానికే అనర్హులు. అందుకే మతప్రసక్తి వచ్చినప్పుడు ఇతర మతాలలో ఉన్న ఐక్యత హిందువులలో లేదు. దేవుడు ఒక్కడే అంటూ, దేవుళ్ళ పేర కొట్టుకు చావటం.

– కె.రామారావు *(హైదరాబాద్)*

'కార్..కార్...' మధ్యతరగతి జీవనంలో కరువవుతున్న మందహాసానికి ప్రతీకగా వ్యంగ్య భావ విలసినిగా వెలువడిన కథ నాకు బాగా నచ్చింది.

పెళ్ళి కాక ముందు నుంచీ ఉన్న సామాన్లు ఉంచుకోలేక రిపేర్లు చేయించు కోలేక కొత్త వాటిని కొనుక్కునే స్తోమత లేక నానాయాతనలు పడుతున్న వారికి ఇదొక విరామ సంగీతం.

కొన్ని అదివరకు లగ్జరీగా భావించేవి నేడు ఉరుకులు పెట్టే కాలగతిలో – అవసరాలుగా మారినా – ఈ వాయిదాల పద్ధతి వచ్చాక అన్నీ అమర్చుకోవలనే 'ఆత్రం' అంతటా వెల్లివిరుస్తున్నది.

ఫైనాన్సు కంపెనీలు, బ్యాంకులు, ఎందరో వెంటపడుతున్నా ఉత్పత్తికి సరి పోను, వినియోగదారులు పెరగడంతో ఎంపిక ఏర్పడి కొన్ని చోట్ల ఆశలను నిరాశలను చేసే వీలు ఏర్పడుతున్నది. ఏదైనా చక్కని చదివించే నేర్పుగల కథ. 'కార్.....కార్.....'

– *ఆర్. పురుషోత్తమరావు*

*(గుంటూరు)*

**మీ ఊళ్లో 'రచన' దొరకడం లేదా? తరణోపాయం? చందాదారులుగా చేరడమే!**

# బాల

(1945-1959)

విహంగ వీక్షణ సంపుటి







**Abroad:**
**US $70**
*(Including packing and forwarding charges by Air Mail)*







**1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"**
**payable at "Hyderabad" and sent to :**
**1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044**
**Ph : 040 - 2707 1500**

వాహిని బుక్‌ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly







# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)  న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**







బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (మమ్ములు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు (స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్‌లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి (వై. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి



















**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Abroad: US $70** *(Including packing and forwarding charges by Air Mail)*

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**














